# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాల అమలు
- నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రూ. కోట్లతో అభివృద్ధి పనులు
- 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



గుర్తూరులో ఆకేరు అనకట్ట మరమ్మతు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు, అక్టోబర్ 4: అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో ప్రతి ఇంట్లో సీఎం కేసీఆర్ ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని గుర్తూరు గ్రామంలో ఆకేరు వాగుపై బ్రిడ్జి, చెక్‌డ్యాం, గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, హరిపిరాలలో బీటీ రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలతో పాటు తొర్రూరులో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. హరిపిరాలలో యువతకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో సాగు నీరు పుష్కలంగా లభించి పంటలు బాగా పండుతుండడంతో సీఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజుగా మారుతున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటైతే కరెంటు ఉండదని, దీపాలు పెట్టుకోవాల్సి వస్తుందని హేళన చేసిన పార్టీల నోరు మూయించేలా 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాకముందు ఏ గ్రామానికి వెళ్లినా కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు దర్శనమిచ్చేవని, పంటలు ఎండిపోయేవన్నారు. ఇప్పుడు తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకుండా సీఎం కేసీఆర్ రైతు బంధు పథకం ప్రవేశపెట్టారన్నారు. రైతు చనిపోతే రూ.5 లక్షలు వారి కుటుంబ సభ్యుల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. పంట దళారుల పాలు కాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదన్నారు. మిషన్ కాకతీయతో చెరువు, కుంటలను అపురూపంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో అన్ని వర్గాల ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.లక్షా116 ఇస్తున్నామన్నారు. 24 గంటల కరెంటు ఇస్తుండడంతో ఓర్వ లేని కేంద్రం ఉచిత కరెంటును నిలిపివేస్తే రాష్ర్టానికి రూ. 30 వేల కోట్లు ఇస్తానని చెప్పినా వినకుండా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఉచిత కరెంటు ఇస్తూ కేంద్రం నిర్ణయాన్ని తిరస్కరించినట్లు తెలిపారు. కేంద్రంలోని మోదీ సర్కారు తెలంగాణపై అడుగడుగునా వివక్ష చూపుతున్నదని మండిపడ్డారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ర్టాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. దేశంలోని పలు రాష్ర్టాల్లో బీఆర్ఎస్‌కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పాల్గొని రాష్ర్టాన్ని సాధించుకున్నామో అదే తరహాలో బీఆర్ఎస్ పార్టీని మూడో సారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌కు తెలంగాణ ఉద్యమ కాలంలోనే ప్రజలు, రైతుల కష్టాలు తెలుసని, వాటిని తీర్చేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తున్నదని విమర్శించారు. ఏటా బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం నిరుపేద ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించిందని, 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో నర్సింగరావు, ఎంపీపీ తూర్పు చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, హరిపిరాల, గుర్తూరు సర్పంచులు రావుల మమతారెడ్డి, మోత్కూరి రవీంద్రాచారి, ఎంపీటీసీలు మేరుగు మాధవి, వల్లపు గోపమ్మ, అడిషనల్ డీఆర్డీవో సట్ల వెంకట్, తహసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీవో కుమార్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కమిషనర్ సరస్వతి, నాయకులు రావుల సురేశ్‌చందర్‌రెడ్డి, మెరుగు ప్రకాశ్ గౌడ్, వల్లపు మల్లయ్య, ఇసంపెల్లి బాలకృష్ణ, కొండ వెంకన్న, బుర్రి మురళి, సింగారపు కుమార్, సదాకర్, గద్దల భిక్షపతి, తోట మురళి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# సీఎం కేసీఆర్ పథకాలు అద్భుతం

- రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం
- బతుకమ్మ చీరెలతో మహిళలకు గౌరవం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- లబ్ధిదారులకు ఉపాధి హామీ బ్యాగ్‌లు, బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పాలకుర్తి రూరల్, అక్టోబర్4: సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి లబ్ధిదారులకు 20 వేల బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రి, 81మందికి కల్యాణలక్ష్మి చెక్కులు, ఉపాధి హామీ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాలు, కులాలు పండుగలకు సమప్రాధాన్యం సంతరించుకుందన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే పండుగలకు ప్రాధాన్యత లభించిందన్నారు. దళిత బంధు, బీసీ లకు బీసీ బంధు, రైతులకు రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మహిళలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబా రక్ వంటి పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని పథకాలను ప్రవేశ పెట్టిన మహాత్ముడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బతుకమ్మ చీరలతో నేతన్నల జీవితాల్లో వెలు గులు నిండాయన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కోతుల సమస్యను ప్రస్తావిస్తాన న్నారు. పాలకుర్తికి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మంజూరు చేసినట్లు చెప్పారు. గోదావరి జలాల తో చెరువులు నింపానని, పాలకుర్తికి 50పడకల దవాఖాన జీఓ మూడు రోజుల్లో విడుదలవు తుందన్నారు. రోడ్లు, ఆలయాలను అభివృద్ధి చేశా నన్నారు. కొడకండ్లకు టెక్స్‌టైల్ పార్కును మం జూరు చేశానన్నారు. ఎన్నికల హామీలను అన్ని నెరవేర్చినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్, తనకు మహిళలు అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుహాసిని, డీపీఓ రంగాచారి, జడ్పీ సీఈఓ అనిల్‌కుమార్, డీఆర్‌డీఓ వసంత, టూరిజం అధికారి గోపాల్ రావు, ఏపీడీ ఎండీ నూరుద్దీన్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎంపీడీఓ వనపర్తి ఆశోక్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సర్పంచ్‌లు ఇమ్మడి ప్రకాశ్, పోగు రాజేశ్వరి, పుస్కూరి రాజేశ్వరి, గాదరి యాదమ్మ, నాయిని మల్లారెడ్డి, కల్వల భాస్కర్‌రెడ్డి, మంద కొంరయ్య, దార శంకరయ్య, పసులాది వెంకటేశ్ పాల్గొన్నారు.

# ప్రధాని మోదీవి దిగజారుడు మాటలు

- నిజామాబాద్ సభలో వ్యాఖ్యలు సిగ్గుచేటు
- స్థాయి.. హోదా మరిచి మాట్లాడడం తగదు
- ప్రధానిగా తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి
- అడుగడుగునా రాష్ట్రంపై విషం కక్కడమే పనా?
- తీవ్రస్థాయిలో మండిపడిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

జనగామ, అక్టోబర్ 4(నమస్తే తెలంగాణ) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన స్థాయి.. హోదాను మరిచి రాజకీయాల కోసం నిజామాబాద్ సభలో ఒక బఫూన్.. జోకర్‌లా మాట్లాడడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా ప్రధానిగా తెలంగాణలోనీ భాగస్వామ్యం చూపించు.. అడుగడుగునా రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తున్నావ్..ప్రజలను కించపరుస్తున్నావ్..ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అవమానించేలా మాట్లాడుతున్నావని మండిపడ్డారు. ప్రధాని హోదాలో తెలంగాణకు పెండింగ్ ప్రాజెక్టులు ప్రకటిస్తారని.. నిధులు మంజూరు చేస్తారని ఆశపడితే దానికి భిన్నంగా తెలంగాణ సమాజాన్ని అగౌరవపరిచేలా.. కేసీఆర్‌ను అవమానపరి చేలా మాట్లాడడం జుగుప్సాకరం.. ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని కడియం పిలుపునిచ్చారు. ప్రధాని, సీఎం ముఖాముఖీ మాట్లాడుకునే సందర్భంలో చాలా చర్చకు వస్తాయ్.. వాటిని రాజకీయానికి ఉపయోగించుకోవడం నీచమని అన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలని ప్రజలు అనుకుంటే అడ్డుకోవడం నీ అయ్య నుంచి కూడా కాదు మోదీ అని కడియం ఘాటుగా స్పందించారు. మోదీకి సిగ్గుంటే..మనిషి వైతే విభజన హామీలను తొక్కిపట్టి.. ఎందుకు వాటిని తొమ్మిదేళ్లుగా ఎందుకు నెరవేర్చలేదు..? ఈ పదేళ్ల ప్రధానిగా నువ్వు తెలంగాణకు ఒరగబెట్టింది ఏంటి? కొత్త రాష్ట్రం అభివృద్ధిలో నీ భాగ స్వామ్యం ఏది? ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం కనీసం సర్వే అయినా చేయించావా? బయ్యారం స్టీల్ ప్రయ త్నం జరిగిందా? కనీసం దానిపై అధ్యయనం చేశారా? ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు వద్ద గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటును పెండింగ్‌లో పెట్టి..ఆంధ్రాలో ముందే ఇచ్చావ్ కదా? అన్నారు. జాకారం వద్ద ట్రైబల్ యూనివర్సిటీకి సరిపడా భూములు అప్పగించినా పదేళ్లుగా ఎందుకు పెండింగ్‌లో పెట్టావ్.. ? పోలవరా నికి ఇచ్చి కాళేశ్వరానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు అని కడియం ప్రశ్నించారు.

***ఓట్లు అడగడానికి బీజేపీకి సిగ్గుండాలి..***

బీజేపీ వాళ్లకు ఓట్లు అడగానికి సిగ్గు ఉందా? నైతికత ఉందా.. అడుగడుగునా తెలంగాణను అవమానిస్తున్న ఇలాంటి పార్టీ మనకు అవసరమా? అని కడియం ధ్వజమెత్తారు. బీజేపీ నేతలకు నిజంగా చీమూ నెత్తురు ఉంటే.. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారు.. మీ పార్టీ ప్రధాని స్థాయి, హోదా మరిచిపోయి.. నీచ రాజకీయాలతో జోకర్, బఫూన్ టైపులో చేసిన హావభావాలు చూస్తే సిగ్గేస్తుందన్నారు. దళిత, మైనారిటీ వ్యతిరేక, తెలంగాణ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలి.. కేసీఆర్ చేతిలోనే రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా.. ఆయనే శ్రీరామ రక్ష అని.. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. సమావేశంలో లింగాలఘనపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, బీఆర్ఎస్ నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, పోకల శివకుమార్, ముసిగుంపుల ఆంజనేయులు ఉన్నారు.

# ప్రతి తండాకు కేసీఆర్ పథకాలు

- బీఆర్ఎస్ పాలనలో గ్రామాలకు సకల సౌకర్యాలు
- ఎంపీ మాలోత్ కవిత
- ప్రజలకు పాలేరుగా పనిచేస్తా
- వలస పార్టీలకు ఓటు వేయవద్దు
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



పోస్టాఫీస్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 4: రాష్ట్రంలో ప్రతి తండాకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని రెడ్యాల గ్రామం, సికింద్రాబాద్ తండాలో సబ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించి, జీపీ భవనానికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ గత పాలకులు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ మాయమాటలు చెప్పుతున్నారని, వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేస్తున్నాయని, అభివృద్ధి చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. మానుకోట ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికి పాలేరుగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సకల సౌకర్యాలను కల్పిస్తున్నారని, దళితులకు దళిత బంధు, రైతులకు పెట్టుబడి సాయం, బీసీ బంధు, మైనార్టీ బంధు, గొల్ల, కురుమ సోదరులకు గొర్రె పిల్లలు, మత్స్యకారులకు చేప పిల్లలు అందిస్తున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ చేయని అభివృద్ధిని కేసీఆర్ కేవలం 9 ఏండ్లలో చేశారన్నారు. ఎంతో కష్టపడి 24 గంటల విద్యుత్ అందిస్తున్నారన్నా రు. మానుకోట గడ్డపైన గులాబీ జెండాను ఎగు ర వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రి యాంక, సర్పంచ్ కోడూరు రంగనాయకమ్మ, కేస న్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ ఇస్తా రి నాయక్, ఎంపీటీసీ లలిత, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను, వర్కింగ్ ప్రెసి డెంట్ అశోక్ నాయక్ పాల్గొన్నారు.